# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ అక్టోబర్ 26 శనివారం 2024
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 99
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

## కేటీఆర్‌పై వ్యాఖ్యలు.. కొండా సురేఖపై కోర్టు సీరియస్

2లో

## సిరిసిల్లనేతకు ఉరేయవద్దు



పవర్‌లూమ్‌కు ఛార్జీలు పెంచవద్దు
పెద్ద పరిశ్రమలగాటన చేనేతను చేర్చవద్దు
ఇఆర్‌సి విచారణలో స్పష్టంచేసిన కెటిఆర్

2లో





# మూసీ పునరుజ్జీవం.. బాపూ ఘాట్ అభివృద్ధి

- గుజరాత్‌లో పటేల్ విగ్రహంలా.. బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం
- దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వ వివక్ష
- ప్రభుత్వాలను పడగొట్టడం తప్ప ప్రధాని మోదీ ఏం చేశారు?
- ప్రజాస్వామ్యంపై కేసీఆర్‌కు గౌరవం లేదు
- సీఎం రేవంత్‌రెడ్డి మండిపాటు

2లో


'ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా.. అంతర్జాతీయస్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా బాపూఘాట్‌ను అభివృద్ధి చేస్తాం. గుజరాత్‌లో పటేల్ విగ్రహంలా.. ఇక్కడ గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. మూసీ పునరుజ్జీవాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని భాజపా, భారాసలు వ్యతిరేకిస్తున్నాయి.



## మూసి బాధితులకు అండగా బిజేపి ధర్నా.

- సుందరీకరణకు ఓకే...ఇల్ల కూల్చివేతలకు నో
- మూసీ సుందరీకరణ పేరుతో స్కామ్
- సుందరీకరణతో డబ్బులు దండుకునే యత్నం
- బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్
- రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం
- మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు

3లో



2లో


## ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు
గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు
తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**తదుపరి విచారణ నవంబర్ 4కు వాయిదా**

**హైదరాబాద్:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిల్‌ను దాఖలు చేశారు. పార్టీ పర్సన్‌గా వాదనలను కేఏ పాల్ వినిపించారు. కేఏ పాల్ వాదనలు విన్న తర్వాత ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 4వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. తెలంగాణ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యాచారులపై హైకోర్టులో మరో



పిల్ దాఖలైంది. ఈ పిల్‌ను కూడా కేఏ పాల్ దాఖలు చేశారు. కేఏ పాల్ వాదనలను వినిపించారు. వాదనలు విన్న అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 4వ తేదీకు హైకోర్టు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్ట్ విచారణ చేసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఈరోజు విచారణ చేసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడంలేదన్నారు. పిటీషనర్ల తరపు న్యాయవాదులు.

దీనిపై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. కాగా బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జులై 3న హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్?ను వీడి కాంగ్రెస్?లో చేరారని.. వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజూరాబాద్? శాసన సభ్యులు

పాడి కౌశిక్ రెడ్డిలు కొద్ది రోజుల క్రితం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.



2లో

## యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ పనులు

హైదరాబాద్‌ను ఉత్తమంగా నిలబెట్టే ప్రయత్నం: ఉత్తమ్



2లో

## బ్యారేజీల్లో 2019 నుంచే సమస్యలు

- కాఫర్ డ్యాం నీటమునగడంతో ఎత్తు పెంచాం
- డిజైన్ల మార్పుతో అంచనా వ్యయం పెరిగింది
- కాళేశ్వరం కమిషన్ ఎదుట ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు
- మాటలకు, అఫిడవిట్ కు పొంతనలేదని కమిషన్ ఆగ్రహం

# భూదాన్ భూముల భాగోతం..ఐఏఎస్‌పై ఈడీ ప్రశ్నల వర్షం

హైదరాబాద్: భూదాన్ భూముల భాగోతంపై ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఈడీ ప్రశ్నల వర్షం కురిపించింది. భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ ఈడీ అధికారుల విచారణ కొనసాగుతుంది. విచారణలో భాగంగా ఐఏఎస్ అమోయ్ కుమార్ శుక్రవారం ఉదయం ఈడీ కార్యాలయానికి వచ్చారు. అనంతరం, ఆయనను ఈడీ అధికారులు బయటకు తీసుకెళ్లారు. తిరిగి ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. అయితే ఈడీ కార్యాలయం నుంచి ఐఏఎస్



అధికారిని బయటకు తీసుకెళ్లిన ఈడీ అధికారులు సర్వే నెంబర్ 181,182 మహేశ్వరం మండలం నాగారంలోని భూములపై విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. సుమారు 70ఎకరాల భూదాన్ భూముల అన్యాక్రాంతంపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. భూముల అక్రమ బదిలీ ఆరోపణలు

మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల బదిలీపై ఈడీ విచారణ చేపట్టింది. ఇక్కడ రూ.వందల కోట్ల విలువైన 42 ఎకరాలను ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ అక్రమంగా బదిలీ చేశారని ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా అమోయ్ కుమార్ పనిచేశారు. ఈ మొత్తం వ్యవహారంలో

ఆయన పాత్రపై నిజానిజాలను తేల్చేందుకు విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా ఇవాళ మూడో రోజు ఐఏఎస్ అమోయ్ కుమార్ ఈడీ ఎదుట హాజరయ్యారు.





# యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ పనులు



హైదరాబాద్: యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగారని.. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరాల్లో ఒకటిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నరెడ్కో ప్రాపర్టీ షోకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రగతిలో నరెడ్కో ఒక భాగం. మా ప్రభుత్వం నరెడ్కోకు అండగా ఉంటుంది. గతంలో ఉన్న అనుమతులను మా ప్రభుత్వం రద్దు చేయదు. క్రెడాయ్, ట్రెడ్కో, నరెడ్కో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేయండి. నెలకు ఒకసారైనా మీతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ నిర్మించింది. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ నిర్మిస్తున్నాం. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతున్నాం. ప్రపంచ స్థాయి స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ తీసుకొస్తున్నాం. నగరంలో మౌలికసదుపాయాల కల్పన కోసం రూ.10వేల కోట్లు కేటాయించాం. మా ప్రభుత్వం వ్యాపార రంగానికి అండగా ఉంటుంది. మాది ప్రజాస్వామ్య ప్రభుత్వం. గత ప్రభుత్వాల మాదిరి కాదని ఉత్తమ్ అన్నారు.

# బ్యారేజీల్లో 2019 నుంచే సమస్యలు





**హైదరాబాద్:** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో 2019 నుంచే సమస్యలు వచ్చాయని ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ కు తెలిపారు. ఇవాళ రెండో రోజు విచారణకు హాజరైన ఆయన పలు కీలక విషయాలను కమిషన్ కు తెలిపారు. మొదట నిర్మించిన కాఫర్ డ్యాం వరదలో మునిగిపోవడంతో ఎత్తు పెంచాల్సి వచ్చిందని చెప్పారు. డిజైన్ల ఖరారులో ఆలస్యం, మార్పుల కారణంగా అంచనా వ్యయం పెరిగిందని కమిషన్‌కు వివరించారు. డిజైన్‌లో మార్పులతో అంచనా వ్యయం అంత భారీగా పెరుగుతుందా? అంటూ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసిందని తెలుస్తోంది. కాళేశ్వరానికి ముందు ప్రాణహిత – చేవెళ్ల కోసం రూ.14వేల కోట్లకు పైగా విలువైన పనులు చేశారని, అందులో రూ.750 కోట్ల విలువైన పనులు ఫలితం లేకుండా పోయాయని వెంకటేశ్వర్లు తెలిపారు. సవరించిన అంచనా వ్యయాన్ని అప్పటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిఆమోదించారని చెప్పారు. మేడిగడ్డ విషయంలో సబ్ స్టాన్షియల్ సర్టిఫికెట్, మిగతా రెండు బ్యారేజీలకు పూర్తి సర్టిఫికెట్ ఇచ్చామని వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక అంశాలు, భూసేకరణ వల్లే బ్యారేజీల పనుల్లో ఆలస్యం అయినట్లు వివరించారు. అఫిడవిట్‌లో ఇచ్చిన సమాచారానికి, చెబుతున్న సమాధానాలకు పొంతన లేదని కమిషన్ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మూడు బ్యారేజీలకు సంబంధించి స్పష్టంగా సమాధానాలు ఇవ్వాలని ఆదేశించింది. కొన్ని ప్రశ్నలకు సమాధానాలు, వాటికి ఆధారాలను సోమవారం సమర్పిస్తానని వెంకటేశ్వర్లు తెలుపడంతో కమిషన్ ఆమోదించింది.

## కేటీఆర్‌పై వ్యాఖ్యలు.. కొండా సురేఖపై

# కోర్టు సీరియస్



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంకెప్పుడూ కేటీఆర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని మొట్టికాయలు వేసింది.కొండా సురేఖ తనపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన 100 కోట్ల పరువు నష్టం కేసుపై నేడు విచారణ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు సిటీ సివిల్ కోర్టు మొట్టికాయలు వేసింది. ఇంకెప్పుడూ కేటీఆర్ పైన ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఆదేశించింది. కొండా సురేఖ వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యుట్యూబ్, ఫేస్ బుక్, గూగుల్ ప్లాట్ ఫామ్స్ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది.ఇదే సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయంటూ మండిపడింది. ఓ బాధ్యత గల మహిళ మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు మరోసారి చేయవద్దని హితవు పలికింది. కొండా సురేఖ వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని కోర్టు పేర్కొంది.

# మూసీ పునరుజ్జీవం..బాపూ ఘాట్ అభివృద్ధి



**హైదరాబాద్:** మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరపున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ తనని తాను ఓ జమిందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష

**డయేరియా అదుపులో ఉందని కలెక్టర్ల వివరణ**

**అమరావతి :** పల్నాడు జిల్లా దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ శుక్రవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులతో మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం దాచేపల్లిలో డయేరియా అదుపులోనే ఉందని మంత్రికి కలెక్టర్ చెప్పారు. కొత్తగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యాధికారులు తెలిపారు. మరోవైపు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసి నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు. కాగా.. దాచేపల్లిలో నగర పంచాయతీలోని అంజనాపురం కాలనీలో డయేరియా ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వ్యాధి తీవ్రతో ఇప్పటికే ఇద్దరు మృతువాత పడగా, 16 మంది వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న పరిస్థితి. అయితే కలుషిత మంచి నీరు తాగడం వల్లే అతిసారం ప్రబలిందని అధికారులు నిర్ధారించారు. తాగునీటి పైపు లైన్లు మురుగు కాలువలో ఉండటం వల్ల నీరు కలుషితమై ఉండవచ్చని భావిస్తున్నారు. డయేరియాతో డిగ్రీ విద్యార్థి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (21), బండారు చిన వీరయ్య(63) మృతి చెందారు. వీరు ఇద్దరు మృతి చెందడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి నేతృత్వంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి డయేరియా లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్స అందజేస్తున్నారు. కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ శిరి గ్రామాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కాలనీలో పరిస్థితిని సమీక్షించారు.

మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దాచేపల్లి పరిస్థితిపై ఆరా తీసిన విషయం తెలిసిందే. డయేరియాతో ఇద్దరు చనిపోయిన విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం.. డయేరియాకు కలుషిత నీరు కారణమా లేక.. వేరే కారణాలు ఏమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే దాచేపల్లిలో పరిస్థితిని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు. బోర్లను మూసి వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలంటూ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఈరోజు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసిన నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు.

దుర్గమ్మ సేవలో మంత్రి నారాయణ కాగా ఉదయం మంత్రి నారాయణ విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సంద్భంగా మంత్రికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. అలాగే ఆలయ ఈవో కేఎస్ రామారావు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని , చిత్రపటాన్ని మంత్రి నారాయణకు అందించారు.

# ప్రజావాణికి మొత్తం 509 దరఖాస్తులు



హైదరాబాద్: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 509 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 200, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 76, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 35, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 5, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.


# సిరిసిల్లనేతకు ఉరేయవద్దు



రాజన్నసిరిసిల్ల:సిరిసిల్లలో నేతన్నల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదేళ్లు బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాం వంటి ఆర్డర్ ఇక్కడి నేతన్నలకు ఇచ్చామని గుర్తుచేశారు. వర్కర్ టూ ఓనర్ పథకం కోసం దాదాపు రూ. 400 కోట్లు ఖర్చు చేశామని.. అప్పెరల్, టెక్స్ టైల్ పార్క్ లను బలోపేతం చేశామని.. మరమగ్గాలను మోడ్రనైజేషన్ చేశామని తెలిపారు. గత పదేళ్లలో సిరిసిల్లలో ఆత్మహత్యలు ఆగిపోయాయని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 10 మందికి పైగా నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో 10 హెచ్ పీ ల వరకు మాత్రమే సబ్సిడీ ఉందని.. దాన్ని 30 హెచ్ పీ వరకు పెంచాలని కోరారు. సిరిసిల్లను మరో తిరుపూర్ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నం చేసిందని చెప్పారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వటం లేదని అన్నారు. వారికి ఆర్డర్లు వచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని ఈఆర్సీ ఛైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇక్కడ ఉన్న 10 హెచ్ పీ సబ్సిడీని 30 హెచ్ పీ ల పెంచాలని కోరారు. మొత్తంగా ప్రజలపై 18 వేల కోట్ల భారాన్ని మోపాలని చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. అదే విధంగా డిస్కంల ప్రతిపాదనలను తిరస్కరించాలని ఈఆర్సీకి విజ్ఞప్తి చేశారు. సెస్‌ను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మీ తరపున సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి బహిరంగ విచారణను మా సిరిసిల్లలో నిర్వహించినందుకు ఈఆర్సీ ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క సెస్ పరిధిలోనే తీసుకుంటే లక్షా 20 వేలకు పైగా కనెక్షన్లు ఉంటే 75 వేల కనెక్షన్ల వరకు ఎండకాలంలో 300 యూనిట్లకు పైగా వాడుతున్నారని కేటీఆర్ తెలిపారు. కరెంట్ వినియోగమనేది గతంతో పోల్చితే చాలా వరకు పెరిగిందని పేర్కొన్నారు. గత పదేండ్లు స్వర్ణయుగంలా నడించిందని, ఈ పది నెలల నుంచి దినమొక యుగంలా ఉందని చెప్పారు. తమ హయాంలో రైతులపై రూపాయి భారం పడలేదని తెలిపారు. అన్నదాతలకు ఉచితంగా విద్యుత్ అందించామని వెల్లడించారు. ప్రజలపై కరెంటు భారం మోపడం సరికాదన్నారు. సిరిసిల్ల నేతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పారు. అన్నిరకాల పరిశ్రమలకు ఇచ్చే విద్యుత్‌ను ఒకే గాటున కట్టడం కరికాదని చెప్పారు. చార్జీల పెంపుతో కుటీర పరిశ్రమలపై భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఉచిత విద్యుత్ పేరుతో ఉన్న విద్యుత్‌ను ఊడగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చార్జీల పెంపును అడ్డుకుంటామని, ప్రజా పోరాటానికి వెనుకాడమన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరిచేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నదని విమర్శించారు.

# ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

**విశాఖపట్టణం:** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీరం దాటింది. ఒడిశాలోని బిత్తర్‌కనిక జాతీయ పార్క్, ధమ్రా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ పక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం ఉదయం వరకు ఇది కొనసాగి తుపాన్ బలహీనపడనుంది. తుపాను తీరం దాటే సమయంలో భద్రక్, కేంద్రపార జిల్లాల్లో గంటలకు 120 కి.మీ వేగంతో తీవ్రంగా గాలులు వీచాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలాయి. తుపాన్ ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విద్యా సంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించాలని అధికారులు రెండు రాష్ట్రాలకు సూచించారు. కోల్‌కతా, భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్‌ను గురువారం సాయంత్రం శుక్రవారం 9 గంటల వరకు మూసి ఉంచనున్నారు. రెండు రాష్ట్రాల్లో మొత్తం 400 రైళ్లను రద్దు చేశారు. అధికారులు తుపాను ప్రభావితమయ్యే ప్రాంతాలను నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పక్రియ చేపట్టారు. తీవ్ర తుఫాన్ దానా .. శుక్రవారం తెల్లవారు జామున పూరి సమీపంలోని ధమ్రా-హబలి ఖాతి మధ్య ప్రాంతంలో తీరాన్ని దాటింది. దీంతో ఈ ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు వంద నుంచి నూట ఇరవై కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాళ్లు తీరం దాటి సమయంలో వీస్తున్నాయి. ఇప్పుడు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుంది... ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర ఒరిస్సా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఉత్తరకొస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కూడా అక్కడక్కడ వర్షాలు పడడానికి ఆస్కారం ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ.. హబాలి ఖాతి నేచర్ క్యాంప్, ధమ్రాకు సమీపంలో తుపాన్ 'దానా' తీరం దాటిందని, రాత్రి 1:30 గంటల నుంచి శుక్రవారం తెల్లవారు జాము 3:30 గంటల మధ్య తీరం దాటిందన్నారు. ల్యాండ్‌ఫాల్ పక్రియ మరో 2-3 గంటల పాటు కొనసాగుతుందని, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మధ్యాహ్నం నుంచి క్రమంగా బలహీన పడుతుందని, ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. మరోవైపు దానా తుపానుతో రాష్ట్రానికి ముప్పు తప్పింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం పశ్చిమ వాయవ్యంగా పయనించి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడింది.




# జీజీహెచ్ లో డిజిటల్ రేడియోగ్రఫీ సేవలు.

**ప్రారంభించిన రోటరీ గవర్నర్ శరత్ చౌదరి.**

**రోటరీ సేవలను అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్**




**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, అక్టోబర్ 25:**

జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులో డిజిటల్ రేడియోలాజి సేవలు అందుబాటులోకి వచ్చాయి. రూ" 28.30 లక్షల విలువ గల నూతన డిజిటల్ రేడియోగ్రఫీని రోటరీ క్లబ్ అందించగా, శుక్రవారం రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ శరత్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ గ్లోబల్ గ్రాంట్ క్రింద, రోటరీ క్లబ్ ఆఫ్ అట్లాంట, సౌత్ రోటరీ క్లబ్ ఆఫ్ బాల్విన్, రోటరీ క్లబ్ ఆఫ్ సింగపూర్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ సహకారంతో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి డిజిటల్ రేడియోగ్రఫీ సిస్టంను అందజేయడం జరిగిందని అన్నారు. ఒక నిమిషం వ్యవధిలోనే ఫిలిం ని డిజిటల్ టెక్నాలజీ ద్వారా డాక్టర్ కి వాట్సాప్ సందేశంలో పంపించడం ఈ ఎక్స్ రే మిషిన్ ప్రత్యేకత అన్నారు. దీని ద్వారా చికిత్స మరింత త్వరగా అందుతుందని, సమాజ సేవ చేయడమే రోటరీ క్లబ్ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఉత్తర తెలంగాణలోనే నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుంచి ఎంతోమంది పేద రోగులు చికిత్స నిమిత్తం నిత్యం రావడం జరుగుతుందని అన్నారు. అలాంటివారికి రోటరీ క్లబ్ ద్వారా వైద్య సేవలు అందడం సంతోషకరమన్నారు. లక్షల రూపాయలతో ప్రాజెక్టులను ఏర్పరచుకొని ఇలాంటి వ్యవస్థలను రూపొందిస్తే పేద రోగులకు వైద్య సేవలు అందించే ఆస్పత్రి డాక్టర్లు నర్సులు రోటరీ క్లబ్ యొక్క నిజమైన పార్ట్నర్స్ అని పేర్కొన్నారు. గతంలో కూడా జిజిహెచ్ కు అనేకర కాలైనటువంటి పరికరాలను, ఇతర సామాగ్రిని రోటరీ అందించిందని, రాష్ట్రవ్యాప్తంగా కూడా కేవలం ఆస్పత్రుల్లోనే కాకుండా పేద ప్రజలకు సాయం అందించే విధంగా రోటి క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు.

**రోటరీ సేవలు అభినందనీయం: డాక్టర్ ప్రతిమ రాజ్.**

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కొన్ని సంవత్సరాలుగా ముఖ్యంగా కోవిడ్ సమయంలో కూడా రోటరీ క్లబ్ అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రతిమరాజ్ అన్నారు. ఇప్పటివరకు కొన్ని లక్షలు రూపాయల విలువచేసే సామాగ్రినిజిజిహెచ్ కు అందించడం జరిగిందని, వారు అందించిన సామాగ్రి అలాగే ఇతర వైద్య పరికరాలతో జిజిహెచ్ కు వచ్చే ప్రతి పేదకు వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోరోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షులు విజయరావు, జనరల్ సెక్రెటరీ గంగారెడ్డి, ట్రెజరర్ భరత్ పటేల్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి ఏడి, రేడియాలజీ హెచ్ ఓ డి , పి డి జి డి గౌతమ్ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సభ్యులు, కోశాధికారి జ్ఞాన ప్రకాష్, రామకృష్ణ, డాక్టర్ హరీశ్ స్వామి, గ్లోబల్ విజడ్ సభ్యులు సురేన్ పోరూరి, వేద్ ప్రకాష్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శిశువుకి "ఆకర్ష"గా నామకరణం.

**- ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్.**

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, అక్టోబర్ 25**



ఆసుపత్రిలో అనాధ శిశువుకి "ఆకర్ష" గా ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ నామకరణం చేశారు. జిజిహెచ్ ఆసుపత్రిలో గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ కి చెందిన ఒక మైనర్ బాలిక క్రిటికల్ స్టేజ్ లో రావటం జరిగిందని, తనతో ఎవరు అటెండర్లు లేకపోయిన, ట్రీట్మెంట్ ఇచి ప్రత్యేక శ్రద్ధ తీస్కోవడం జరిగిందని ఆస్పత్రి సూపర్టెంట్ డాక్టర్ ప్రతిమరాజు తెలిపారు . కానీ క్రిటికల్ స్టేజ్ రావటం వల్ల బ్రతికించలేక పోయామన్నారు. ఆమె ఒక శిశువుకు జన్మనిచ్చి పరిస్థితి విషమించడంతో మరణించిందన్నారు. శిశువు కి శ్వాస సమస్య వల్ల (46) రోజులు ఎన్ ఐసియు లో ఉంచి కాపాడడం జరిగిందన్నారు. కొన్ని కారణాలవల్ల ఆ మైనర్ బాలిక భర్తని పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. అనాధగా మిగిలిన ఆ శిశువుని మానవతావాదంతో "ఆకర్ష" ??? నామకరణం చేసి శిశు గృహ సిబ్బంది కి డాక్టర్ ప్రతిమ రాజ్ అందజేశారు. దీనికి సంబంధించిన కేసు పోలీసుల దర్యాప్తులో ఉందని ఆమె తెలిపారు.

# ఇంటర్న్షిప్ సాధించిన విద్యార్థులు.

**- అభినందించిన టియు విసి ప్రో.యాదగిరి రావు.**

**వేగుచుక్క న్యూస్:**




తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ జువాలోజి విభాగం మొదట్ బ్యాచ్ విద్యార్థులు ముగ్గురు హాల్స్ లైఫ్ సైన్సెస్ కంపెనీ లో ఇంటర్న్షిప్ కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు డి.సరిత, ఎం.అవినాష్, అజయ్ గౌడ్ ల ఆర్డర్ కాపీ లను వైస్ ఛాన్సర్ ప్రో.యాదగిరి రావు, రిజిస్టర్ ఆచార్య యాదగిరి చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు.

ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ప్రో.యాదగిరి రావు మాట్లాడుతూ, పేదరికంలో ఉన్న విద్యార్థులు అద్భుతాలు సృష్టించాలని పేర్కొన్నారు. కష్టపడితే బంగారు భవిష్యత్తును అందుకుంటారన్నారు. విశ్వవిద్యాలయ విద్యా ర్థులు ఇంటర్న్షిప్ పొందటం సంతోషదా యకం అన్నారు. జువాలొజీ విభాగం స్థాపించిన తర్వాత మొదటి తరం విద్యార్థులు ఈ అవకాశం పొందటం విశ్వవిద్యాల యానికి గర్వంగా ఉంద న్నారు. ఇందుకు కృషి చేసిన జూవాలజీ హెడ్ డాక్టర్ ప్రసన్న శ్రీలను, ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ ను, ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ సునీల్ కుమార్ ను, డాక్టర్ విజయ్ కుమార్ ను, మిస్టర్ శ్రీకాంత్ ను అభినందించారు. మిగతా విభాగాల విద్యార్థులు ఇలాగే అవకాశాలు అందుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ ప్రసన్న శీల లు ఇంటర్న్షిప్ కు అవకాశం కల్పించిన హువెల్ కంపెనీ సీఈఓ డా.శిశిర్ కుమార్, డా.రచన త్రిపాఠి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# తహసీల్దార్లు సత్వర చర్యలు తీసుకోవాలి.

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**




**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 25:**



ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై తహసీల్దార్లు సత్వర చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువులోగా ఆయా పనులు పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓలు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత కలెక్టరేట్ సెక్షన్ పర్యవేక్షకులతో పలు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ధరణీ, రాష్ట్ర జిల్లా ప్రజావాణి దరఖాస్తులు, అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధ కేసులు, భూ సేకరణ, మానవ హక్కుల కమీషన్, ఎస్సీ కమీషన్, ఎస్టీ కమీషన్ కేసులు వివరాలు, ప్రభుత్వ భూముల ప్రొటెక్షన్, ప్రతేక ఓటరు నమోదు కార్యక్రమం, ఎల్.ఆర్.ఎస్., తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణీ కి సంబంధించిన అంశాలపై ప్రతీ రోజు రెండు మండలాలపై సమీక్షా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజావాణి క్రింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు. ఏం.ఎల్.సి. కోసం ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. సర్వే పనులను సమీక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు.

# మూసి బాధితులకు అండగా బిజేపి ధర్నా.

**- పాల్గొన్న నిజమాబాద్, కామారెడ్డి, ఆర్మూరు ఎమ్మెల్యేలు.**

**వేగుచుక్క న్యూస్:**










మూసి బాధితులకు అండగా బిజేపి ఆధ్వర్యంలో హైదారాబాద్ లో శు క్రవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నిజమాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నిజమాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి , ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి ధర్నా లో పాల్గొని, బాధితులకు అండగా పోరాడుతామని ప్రసంగించారు.



# ఎమ్మెల్యే శంకర్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 25:**

ఆదిలాబాద్ జిల్లాకు వెళ్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు కామారెడ్డి జిల్లాలో త్రుటిలో ప్రమాదం తప్పింది. లారీ వెనుక నుండి డీ కొండంతో ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు ధ్వంసం అయింది. ఎమ్మెల్యేకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తా 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న ఎమ్మెల్యే రాయల్ శంకర్ అంగరక్షకులతో కలిసి కారులో వెళ్తుండగా స్పీడ్ బ్రేకర్ రావడంతో ఎమ్మెల్యే డ్రైవర్ సడన్ గా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వచ్చిన లారీ కారును ఢీ కొట్టింది. సడన్ గా ఊహించని ప్రమాదం చోటు చేసుకోవడంతో ఎమ్మెల్యే అతని అంగరక్షకులు హైరానా పడ్డారు. కారులో ఉన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు అంగరక్షకులకు ఇలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సదాశివ నగర్ పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకరు వేరే వాహనం తెప్పించుకొని వెళ్ళిపోయారు.

# టియు భవనాలను సందర్శించిన వీసీ.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, అక్టోబర్ 25:**





తెలంగాణ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న సైన్స్ కళాశాల భవనాలను వైస్ ఛాన్సర్ ఆచార్య టీ.యాదగిరి రావు రిజిస్టర్ ఆచార్య యాదగిరి తో కలిసి శుక్రవారం సందర్శించారు. నిర్మాణంలో నాణ్యమైన వస్తువులను వాడాలని, ల్యాబ్ లకు తరగతి గదులకు అనుగుణంగా నిర్మాణాలు చేయాలని ఆదేశించారు. అనంతరం న్యాయ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు.

**హెల్త్ సెంటర్ ను సందర్శించిన వీసి**

హెల్త్ సెంటర్ ను సందర్శించి హెల్త్ సెంటర్ లోని పరికరాలను, టాబ్లెట్, టానిక్ సిరప్ లను పరిశీలించినారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడుతూ, నాణ్యమైన మందులు అందించాలన్నారు.

**బాలికల వసతి గృహాన్ని పరిశీలన.**

బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి బాలికలకు రుచికరమైన, రుచికరమైన, నాణ్యమైన భోజనము సమయానికి అందించాలని హాస్టల్లో ఉండే బాలికలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని హాస్టల్ చుట్టుపక్కల పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రత పాటించాడానికి చర్యలు తీసుకోవాలని వార్డెన్ డాక్టర్ కిరణ్మయి ని, చీఫ్ వార్డెన్ ఐలేని మహేందర్ ను ఆదేశించారు.





# ప్రేమకలాపం..!

అమ్మాయితో అభిషేక్ బచ్చన్

బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వీరిద్దరి విడాకుల గురించే చర్చ నడుస్తుంది. మరోవైపు నటి నిమ్రత్ కౌర్ తో అభిషేక్ డేటింగ్ అంటూ మరో చర్చ తెరపైకి వచ్చింది. అయితే ఇది కేవలం రూమర్స్ మాత్రమే. ఇప్పటివరకు దీనిపై అభిషేక్, ఐశ్వర్య స్పందించలేదు. నిమ్రత్ పేరు అభిషేక్‌తో కలిపి చర్చనీయాంశం కావడంతో ఆమె గురించి చాలా విషయాలు తెలుసుకోవాలని అభిమానులు గూగుల్లో తెగ సెర్చ్ చేస్తున్నారు. ఇంతకీ ఆమె ఎవరు.. ? బ్యాక్ గ్రౌండ్ ఏంటీ అనే విషయాలపై చర్చ నడుస్తోంది. ఇక నిమ్రత్ కూడా 42 ఏళ్ల వయసులో కూడా ఒంటరిగానే ఉంది. నిమ్రత్ కౌర్ తండ్రిని కశ్మీర్‌లో తిరుగుబాటుదారులు హతమార్చారు. ఈ సంఘటన తర్వాత నిమ్రత్ కుటుంబ జీవితం పూర్తిగా మారిపోయింది.

సహా ఢిల్లీకి వచ్చింది. ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేసిన నిమ్రత్ మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ ప్రారంభించిన తర్వాత, నిమ్రత్‌కు చాలా ప్రకటనలలో నటించే అవకాశం వచ్చింది. నిమ్రత్ 2006లో విడుదలైన వన్ నైట్ విత్ ది కింగ్ చిత్రంలో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. కానీ 2012లో విడుదలైన 'పెడ్లర్స్' సినిమా ఈ నటికి పాపులారిటీని తెచ్చిపెట్టింది. ఎన్నో సినిమాల్లో నటించిన ఈ భామకు 'లంచ్‌బాక్స్' సినిమాతో మరింత గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత అభిషేక్ బచ్చన్‌తో కలిసి 'దసవి' సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది. సినిమాలో అభిషేక్ భార్య పాత్రలో నిమ్రత్ నటించింది. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య రిలేషన్ మొదలైనట్టు టాక్.



# నా విలువను పెంచేదు..

పీఆర్ ఏజెన్సీపై సాయి పల్లవి కామెంట్స్

ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న భామల్లో ఒకరు సాయి పల్లవి. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి అమరన్. శివకార్తికేయన్ నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. సాధారణంగా బాలీవుడ్ సెలబ్రిటీలు తమ స్టార్‌డమ్, మార్కెట్‌ను పెంచుకునేందుకు పీఆర్ ఏజెన్సీలను పెట్టుకుంటారని తెలిసిందే. అమరన్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సాయిపల్లవి బీటౌన్‌లో పీఆర్ మాఫియా గురించి చెప్పుకొచ్చింది. తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు. అంతేకాదు పీఆర్ నా విలువను పెంచదు. నా గురించి తరచూ మాట్లాడితే జనాలకు విసుగు వస్తుంది. నేను ఖాళీ పబ్లిసిటీ కంటే నిజమైన అనుబంధానికి ఎక్కువ విలువ ఇస్తానని చెప్పుకొచ్చింది సాయిపల్లవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాయిపల్లవి మరోవైపు

నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో శ్రీకాకుళం అమ్మాయి సత్యగా కనిపించనుంది. హిందీలో రామాయణతోపాటు టైటిల్ ఫిక్స్ కాని మరో సినిమా కూడా చేస్తోంది.

# చిరంజీవికి అక్కినేని నాగార్జున ఆహ్వానం

అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం



మెగాస్టార్ చిరంజీవి అక్కినేని జాతీయ అవార్డుకు ఎంపికయ్యారని తెలిసిందే. అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం జరుగనుంది. 2024 కార్యక్రమానికి ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవికి ఆహ్వానం అందించాడు అక్కినేని నాగార్జున. చిరంజీవిని కలిసి అవార్డ్ సెర్మనీకి రావాల్సిందిగా ఆహ్వానపత్రికను అందించాడు నాగార్జున. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్కే సినీ ప్లెక్స్‌లో ఏఎన్నార్ శత జయంతి వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే.

ఈ కార్యక్రమానికి నాగార్జునతో పాటు కుటుంబ సభ్యులు, ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. రెండేళ్లకోసారి ఏఎన్నార్ అవార్డులు ఇస్తున్నామని.. ఈ సారి చిరంజీవికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామని చెప్పాడు.

# రూ. 7.50 కోట్లతో లగ్జరీ కారు కొన్న రామ్‌చరణ్



పాన్ ఇండియా లెవల్లో అత్యధిక ఫాలోవర్స్ ఉన్న హీరోలలో రామ్ చరణ్ ఒకరు. కెరీర్ ఆరంభంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న చరణ్.. తనదైన నటనతో విమర్శకులను మెప్పించాడు. విభిన్న కథలను ఎంచుకుంటూ తెలుగులో టాప్ నటుల్లో ఒకరిగా ఎదిగారు. సినిమాల్లో నటించడమే కాకుండా... మంచి వ్యాపారవేత్తగా గుర్తింపు తెచ్చుకున్నాడు. తనకు కావాల్సింది ఏదైనా.. దక్కించుకునే రేంజ్‌కు ఎదిగాడు. ఇక ఈక్రమంలోనే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. ఓ బ్రాండ్ న్యూ లగ్జరీ కార్ కొన్నాడట. టాలీవుడ్‌లో ఇంత ఖరీదైన లగ్జరీ కారు మరెవరికీ లేదట. కార్లంటే చాలా ఇష్టపడే రామ్ చరణ్.. తాజాగా రోల్స్ రాయిస్ స్పెక్టర్‌ను కార్‌ను కొనుగోలు చేశారట. ఈ కారు ధర దాదాపు 7.50 కోట్ల రూపాయలు. ఇక ఈ స్పెక్టర్ కారు రోల్స్ రాయిస్ లోని ఇతర కార్ల కంటే డిజైన్, టెక్నాలజీ పరంగా చాలా అడ్వాన్స్ స్టేజ్‌లో ఉంటుంది. ఇక ఇప్పటికే చరణ్ గ్యారేజీలో అనేక కార్లు ఉన్నాయి. అలాగే సొంతంగా ప్రైవేట్ జెట్ కూడా కలిగి ఉన్నాడు. అంతేకాదు.. విమానయాన పరిశ్రమలో రామ్ చరణ్ భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టాడు. రామ్ చరణ్ సినిమా నిర్మాణంతో పాటు రియల్ ఎస్టేట్ రంగంలో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.



# 15 ఏళ్లకే హీరోయిన్ ఎంట్రీ

మొదటి సినిమానే ఓ సెన్సేషన్ సినీరంగుల ప్రపంచంలోకి బాలనటిగా అడుగుపెట్టి ఆ తర్వాత టాప్ హీరోయిన్ గా ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. హిందీలో అనేక చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత కథానాయికగా తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇంకేముంది తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ మంచి పాపులారిటిని సంపాదించుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆ హీరోయిన్ చాలా స్పెషల్.. చైల్డ్ ఆర్టిస్టుగా తన నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆ తర్వాత కథానాయికగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అందం, అభినయంతో తొలి సినిమాతోనే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అయ్యింది. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ ఆ తర్వాత మాత్రం ఈ బ్యూటీకి సరైన బ్రేక్ రాలేదు. దీంతో తెలుగులో ఆఫర్స్ తగ్గిపోయాయి. 15 ఏళ్లకే చిత్ర పరిశ్రమలో హీరోయిన్‌గా మెరిసిన ఆ తార ఎవరో తెలుసా.. తనే హన్సిక మోత్వాని. అల్లు అర్జున్ నటించిన దేశ ముదురు సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఒక్కసారిగా హన్సిక పేరు మారుమోగింది. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. స్టార్ స్టేటస్ రాకపోయినా జనం గుండెల్లో స్థానం సంపాదించుకుంది హన్సిక. ఆమె నటనకు టాలీవుడ్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. టాలీవుడ్, కోలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన ఈ ముద్దుగుమ్మ పలు హిట్ చిత్రాల్లో నటించింది. కానీ కొన్నాళ్లుగా ఈ బ్యూటీకి తెలుగులో ఆఫర్స్ రాలేదు. దీంతో కేవలం ఓటీటీలో పలు వెబ్ సిరీస్ చేస్తూ బిజీగా ఉంటుంది. కెరీర్ మధ్యలోనే తన స్నేహితుడి సోహైల్ ఖతురియాను వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న హన్సిక..సొంతంగా యూట్యూబ్ ఛానెల్ కూడా స్టార్ట్ చేసింది.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తాజా ఫోటోలను, అభిమానులతో పంచుకుంటుంది. మె షేర్ చేసిన కొన్ని ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత హన్సిక తన లుక్‌ను పూర్తిగా మార్చుకుని మరింత అందంగా మారింది. గతంలో హన్సిక గురించి అనేక విమర్శలు వచ్చాయి. హన్సిక హార్మోజ్ ఇంజక్షన్ వేసుకుందని జోరుగా వార్తలు వచ్చాయి. కానీ వాటిపై క్లారిటీ ఇచ్చింది. నాపై వచ్చిన ఆరోపణలు నన్ను చాలా బాధించాయని హన్సిక తెలిపింది.

# రెండు సినిమాలతో ఉన్నదంతా పోగొట్టుకున్నాడు



బాలీవుడ్ ఇండస్ట్రీలోని టాప్ సెలబ్రెటీలలో కపిల్ శర్మ ఒగకరు. కపిల్ శర్మ టీవీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన షో. గత దశాబ్దానికి పైగా టీవీలో కామెడీ షోను హోస్ట్ చేస్తూ జనాలకు దగ్గరయ్యాడు కపిల్ శర్మ. అంతకుముందు అతడు స్టాండప్ కమెడియన్. ప్రస్తుతం ఈ టాక్ షో ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం అవుతుంది. కపిల్ శర్మ టీవీ పరిశ్రమలో అత్యధిక పారితోషికం తీసుకునే నటుడిగా కూడా పేరు పొందాడు. బుల్లితెర ద్వారా వందల కోట్లు సంపాదించిన కపిల్ శర్మ సినిమాల్లోకి వెళ్లి మొత్తం పోగొట్టుకున్నాడట. 'ఫీల్ ఇట్ ఇన్ యువర్ సోల్' పేరుతో యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న కపిల్ శర్మ.. క్కడ తన జీవితంలో జరిగిన చేదు సంఘటనల గురించి అనేక విషయాలను పంచుకున్నాడు. అలాగే తన జీవితంలో వచ్చిన పాత రోజులను గుర్తు చేసుకున్నారు. "నేను కేవలం 1200 రూపాయలు జేబులో పెట్టుకుని ముంబైకి వచ్చాను. చాలా రోజులు నేను ఒక్క పూట కూడా తినడానికి ఇబ్బంది పడ్డాను. ఆ తర్వాత కపిల్ శర్మ షో ద్వారా సక్సెస్ అయ్యాను. అప్పుడు నా దగ్గర చాలా డబ్బు ఉంది, ఇంత డబ్బు ఉంటే నేను సినిమా నిర్మాతగా మారొచ్చు అని భావించి రెండు సినిమాలు చేశాను. కానీ డబ్బుంటే నిర్మాత కాలేరని ఆ తర్వాత అర్థమైంది. నిర్మాతగా మారాలంటే భిన్నమైన ఆలోచన, ఫ్యాషన్, నాలెడ్జ్ ఉండాలని అర్థమైంది. నా దగ్గర ఉన్న డబ్బు మొత్తం పెట్టి సినిమా చేశాను. కానీ ఆ సినిమాలు సక్సెస్ కాలేదు. దీంతో నా దగ్గరున్న డబ్బు మొత్తం పోయింది. నా బ్యాంక్ అకౌంట్ జీరో అయ్యింది. నేను సంపాదించిన డబ్బంతా పోగొట్టుకున్నాను. దీంతో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాను. ఆ తర్వాత నా ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది.